31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 02 జనవరి 2026 | పేజీలు : 8

### జనవరి 1 నుండి 31 వరకు

## జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు

**◆జిల్లా ఎస్పీఅశోక్ కుమార్**




**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి,01 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణలను రక్షించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తు న్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత 2లో

### జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన

## నూతన సంవత్సరం వేడుకలు

**◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జనవరి 1 :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ముందస్తు కార్యాచరణతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి వేడుకలను సమర్థవంతంగా నిర్వహించమని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బ ృందాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలను అరికట్టేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 138 మంది మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు గుర్తించి పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి శాంతియుతంగా వేడుకలు జరుపుకోవడం వల్లే జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు.

## హుజురాబాద్ "కమలం"లో టికెట్లు దక్కేదెవరికో?

**◆వర్గపోరుతో కమలం సతమతం**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**



ఒకవైపుఅధికారులు మున్సిపల్ ఎన్నికలకు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటరు లిస్టులను వార్డులవారిగా ప్రదర్శించారు. రేపోమాపో రిజర్వేషన్లు కూడా ఖరారుకానున్నాయి. ఎన్నికలకు కూడా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనున్నట్లు తెలుస్తోంది. జనవరిలో ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీలు కూడా హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలను కైవసం చేసుకునే దిశగా కసరత్తు చేస్తున్నాయి.

**బీజేపీలో భిన్న పరిస్థితులు**


హుజురాబాద్ నియోజకవర్గ బీజేపీలో భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. ఇక్కడ కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్గంతో పాటు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వర్గాలు బలంగా పనిచేస్తున్నాయి. ఐతే రెండు వర్గాల మధ్య సమన్వయం లేదని స్వయంగా పార్టీ శ్రేణులే చెప్తున్నాయి. మొన్నటి గ్రామపంచాయతీ ఎన్నికల్లోనూ రెండు వర్గాలు ఎవరికివారే అభ్యర్థులను నిలబెట్టారు. ఐతే పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకపోవడంతో ఇబ్బంది కాలేదు. ఐతే.. కేంద్రమంత్రిగా బండి సంజయ్ ఉండడంతో ఆయన చెప్పినవారికే టికెట్లు వచ్చే అవకాశం ఉంది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కూడా బండి వర్గంలోనే ఉన్నారు. ఆయన సంతకంతోనే బి ఫారాలు ఇచ్చే అవకాశం ఉంది. ఐతే ఈటల వర్గానికి టికెట్లు వస్తాయా? ఒకవేళ టికెట్లు రాకుంటే పరిస్థితి ఏమిటి? ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తారా? లేక పోటీకి దూరంగా ఉంటారా? అనే చర్చ స్థానికంగా జరుగుతోంది. క్షేత్ర స్థాయిలో బీజేపీ బలంగా ఉన్నప్పటికీ.. పార్టీ వర్గాల్లో ఐక్యత లేని కారణంగా అనుకున్న స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది తటస్థంగా ఉన్న పార్టీ శ్రేణుల వాదన. తాజాగా.. కరీంనగర్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు విషయంలో పార్టీ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని, ఎలాంటి సిఫార్సులు అంగీకరించేది లేదని, పూర్తిగా సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని స్పష్టం చేయడం గమనార్హం. గత ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంటలో బీజేపీ ఐదుకు సీట్లు గెలుచుకుంది. ఈసారి అంతకు ఎక్కువే అవకాశం ఉంది. మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలోనూ బీజేపీ కీలక భూమిక పోషించే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ బీజేపీలో వర్గపోరు మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందోననే ఉత్కంఠ నెలకొంది.



## గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ



**చురకలు విలేకరి బీర్‌పూర్ జనవరి 1 :** బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో. గ్రామంలో ఎన్నో రోజుల నుండి పంచాయతీ భవనం లేక సమస్య ద ృష్టిలో పెట్టుకోని సర్పంచ్ అభ్యర్థి రాజగోపాల్ రావు గెల్చిన వెంటనే భావన నిర్మాణం. మొదలుపెడత అని చెప్పడంతో. ముందుకు వచ్చి తన స్వంత స్థలంలో 20. లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భావన నిర్మాణానికి. భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా శాసన సభ్యులు. డా. సంజయ్ కుమార్. చేతుల మీదుగా అఫిడవిట్ రూపంలో పంచాయతీ రాజ్ డి.ఈ. మీలింద్ కు రాజగోపాల్ రావు అందచేశారు. ఇందులో భాగంగా ఆస్థలంలో కొబ్బరికాయ లు కొట్టి భూమి పూజ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో డా. సంజయ్ కుమార్. డి ఈ మీలింద్. మాజీ కే.డి.సి.సి జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావు. సర్పంచ్ రాజగోపాల్ రావు. పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, ఉపసర్పంచ్. శీలం లింగన్న. వార్డ్,సభ్యులు. గ్రామస్థులు. మరియు మండలంలోని ఇతర గ్రామల సర్పంచ్ లు పాల్గొన్నారు.



### అధికారులు, సిబ్బంది అంకితభావం,

## క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

**◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**◆జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 1 :** అధికారులు, సిబ్బంది అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులు, సిబ్బందితో కలసి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన సంవత్సరం జిల్లా పోలీస్ శాఖకు ఎంతో కీలకమైందిగా నిలిచిందని తెలిపారు. పోలీస్ శాఖలో అనేక నూతన ఒడవడికలు, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశ పెట్టడంతో పాటు,సిబ్బంది పూర్తి స్థాయి కార్యనిబద్ధతతో విధులు నిర్వర్తించేందుకు ఇది ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో కూడా జిల్లా పోలీస్ సిబ్బంది మరింత అంకితభావంతో,క్రమశిక్షణతో తమ తమ విధులను నిర్వహిస్తూ జిల్లాలో నేర శాతాన్ని నియంత్రించాలని సూచించారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని మరింత బలోపేతం 2లో

## ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

**-మెట్‌పల్లి సీఐ అనిల్ కుమార్**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జనవరి 1 :** ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టిసి డిపో గ్యారేజిలో డిపో మేనేజర్ మామిడాల సరస్వతి ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించాలని, ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సరస్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పబ్బా కిరణ్ కుమార్,ట్రాఫిక్ సూపరిండెంట్ టి.ప్రమీల, హెడ్ కానిస్టేబుల్ ముజీబ్ ఖాన్,సూపర్వైజర్లు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటరు ముసాయిదా జాబితా విడుదల



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 1 :** ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో ఓటరు ముసాయిదా ఓటర్ జాబితాను కమిషనర్ మామిళ్ళ శ్రీనివాస్ రావు విడుదల చేశారు. వివిధ కార్యాలయాల్లో, మునిసిపల్ కార్యాలయంలో నోటీసు బోర్డుల పై ఓటరు ముసాయిదా జాబితాను అంటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బాలే గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి,01 :** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్న ఉన్నత ప్రాథమిక పాఠశాలలో దీర్ఘకాలంగా విద్యాబోధన చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శివరామకృష్ణ ఇటీవల స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు ప్రమోషన్ పొంది దమ్మన్నపేట గ్రామానికి బదిలీ అయిన సందర్భంగా పాఠశాల పక్షాన ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఇటీవలే నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లతా హాజరై, ప్రమోషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయుడు శివ రామకృష్ణను గౌరవంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు విద్యార్థుల కోసం అందించిన విద్యాసేవలను పలువురు కొనియాడారు.అనంతరం వారికి చిరు జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, గ్రామ కార్యదర్శి సరిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థినులు పుల్లూరు నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.

## జనవరి 1నుండి 31వరకు జాతీయ రోడ్డు...

**మొదటి పేజీ తరువాయి...**అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపకూడదనే అవగాహన,వేగ నియంత్రణ, ట్రాఫిక్ సంకేతాల పాటింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన చౌరస్తాలు, బస్టాండ్‌లు తదితర ప్రజా రద్దీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయనున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్పీ గారు తెలిపారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్,రవాణా శాఖ అధికారి శ్రీనివాస్,యం వి ఐ ప్రమీల,రవాణా శాఖ మెంబర్ శ్రీనివాస్, మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది అంకితభావం,క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

**మొదటి పేజీ తరువాయి...** చేస్తూ ప్రజలకు చేరువయ్యే విధంగా పని చేయాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుకునేలా సేవలు అందించాలని ఎస్పీ సూచించారు.నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖలోని అన్ని విభాగాలలో,అన్ని స్థాయిలలో ఉన్న అధికారులు,సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు.ఆరోగ్యవంతమైన సిబ్బందే సమర్థవంతమైన పోలీసింగ్కు పునాది అని పేర్కొన్నారు.గత సంవత్సరం జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వారి అంకితభావం, కృషి వల్లే జిల్లా వ్యాప్తంగా శాంతియుత వాతావరణం కొనసాగుతోందని తెలిపారు. అనంతరం జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఎస్పీలు వెంకటరమణ, వెంకట రమణ, రఘు చందర్, రాములు, వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని ఆవిష్కరించి గవర్నర్

**చురకలు విలేకరి,హైదరాబాద్, జనవరి 01 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రూపొందించిన 2026 సంవత్సరం మీడియా డైరీని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం హైదరాబాద్ లోని లోక్ భవన్(రాజ్ భవన్)లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఫెడరేషన్ సంఘం గురించి,మీడియా డైరీ గురించి గవర్నర్ కు వివరించారు. మీడియా డైరీని పరిశీలించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ,సమగ్ర సమాచారం



తో రూపొందించిన ఈ మీడియా ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. మీడియా డైరీ రూపొందించి ఫెడరేషన్ ప్రతినిధులను గవర్నర్ అభినందించారు.అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న మామిడి సోమయ్యతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్,బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్,కుడితాడు బాపురావు, నాయకులు పద్మనాభరావు,జె.ఉదయ భాస్కర్ రెడ్డి,గోపాల్ తదితరులు గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షు తెలిపారు.అనంతరం సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లు టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని వేర్వేరుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రికి, స్పెషల్ కమీషనర్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకే రాత్రిలో 281 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

**-నంబర్ ప్లేట్,సరైన ధ్రువపత్రాలు లేని 224 వాహనాలు సీజ్**

**- కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , జనవరి 1 :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు.

**ప్రధాన గణాంకాలు (డిసెంబర్ 31 రాత్రి):**

**డ్రంక్ అండ్ డ్రైవ్:** మద్యం సేవించి వాహనాలు నడిపిన 281మందిపై కేసులు నమోదు చేశారు. ప్రమాదాల నివారణే ధ్యేయంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో పట్టుబడిన 281 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.అదేవిధంగా కమీషనరేట్ వ్యాప్తంగా నంబర్ ప్లేట్ లేని లేదా సరైన ధ్రువపత్రాలు లేని 224 వాహనాలను సీజ్ చేసారు.

**ట్రాఫిక్ ఉల్లంఘనలు :** నిబంధనలు పాటించని వాహనదారులపై భారీగా జరిమానాలు విధించారు.

**కాంటాక్ట్ ఈ-చలాన్:** 68 కేసులు (రూ. 35,000 జరిమానా).

**నాన్-కాంటాక్ట్ ఈ-చలాన్:** 1025 కేసులు (రూ. 4,97,875 జరిమానా).

**మొత్తం చలాన్లు :** 1267 కేసులు నమోదు చేసి, రూ. 6,24,920 జరిమానా విధించారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం పోలీసులు రాత్రంతా విధుల్లో ఉండి నిఘా కొనసాగించారని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాల పట్ల అవగాహన కల్పించినప్పటికీ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని ఆయన తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించిన ప్రజలకు మరియు అంకితభావంతో పనిచేసిన పోలీస్ సిబ్బందికి సిపి అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 01 :** నుస్తులాపూర్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు తిమ్మాపూర్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామకృష్ణ కాలనీ, నుస్తులాపూర్,పర్లపల్లి గ్రామాల్లో అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఇంద్రనగర్‌లోని సాయిబాబా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు,నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు



నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.అంతకు ముందు నుస్తులాపూర్ గ్రామంలో తన సొంత ఖర్చులతో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గతంలో ఉన్న వాటర్ ప్లాంట్ పాడవడంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. భవిష్యత్తులో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అలాగే ఇప్పటికే ఇరుకుగా ఉన్న రోడ్లను వెడల్పు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని తెలిపారు.తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు.కరీంనగర్ సివిల్ హాస్పిటల్‌లో లయన్స్ క్లబ్ సౌజన్యంతో గుంటి మధుకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.నుస్తులాపూర్ ప్రాథమిక పాఠశాలలో గూడ సందీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్‌తో పాటు స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు గుంటి లావణ్య మల్లేశం, నీలం చంద్రారెడ్డి, మక్తపల్లి ఉపసర్పంచ్ పెంట చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.ఎల్. గౌడ్, మేడి అంజయ్య, గుంటి మధు, తమ్మనవేని రాజు యాదవ్, మహమ్మద్ నిస్సార్, రొడ్డా అనిల్, రాజేంద్రప్రసాద్, రమేష్ యాదవ్, తమ్మనవేని శ్రీను యాదవ్, అన్వర్, పోతు మహేష్, కొమ్ము కుమార్, కొయ్యడ రాములు, కెమెరా బాబు, బూడిద శ్రీనివాస్, పార్నంది శ్రీనివాస్, పార్నంది జగదీష్, వేముల సంపత్, తుమ్మల రమేష్, మాచర్ల అనిల్, మాచర్ల శ్రీనివాస్‌తో పాటు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరుడి అన్నప్రసాదం

## -మెట్‌పల్లిలో మత సామరస్యాన్ని చాటుకున్న ఖుతుబొద్దీన్ పాషా



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 1 :** మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశాడు ఓ ముస్లిం సోదరుడు. పట్టణంలోని అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి, అందరికి ఆదర్శంగా నిలించాడు మెట్ పల్లి పట్టణానికి చెందిన మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా. పట్టణానికి చెందిన సుమారు 25 మంది స్వాములకు బిక్ష చేశారు. ఇందులో భాగంగా గురువారం మెట్ పల్లి చెందిన ఎండి ఖుతుబొద్దీన్ పాషా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేశారు. స్వయంగా అయ్యప్పలకు వడ్డించి తాను భిక్షను తిని మత సామరస్యాన్ని చాటి అందరికి ఆదర్శంగా నిలిచాడు. మతాలను పక్కనపెట్టి ఖుతుబొద్దీన్ పాషా అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే అయ్యప్ప మాల ధారణ సమయంలో ముస్లిం సోదరులు ఎవరో ఎకరు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నారని తెలిపారు.వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఖుతుబొద్దీన్ పాషా మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేయించడం చాలా సంతోషంగా ఉందని, మతాలను పక్కన పెట్టి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా అన్న దానం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు అయ్యప్ప స్వాములు. మత సమరస్యానికి ప్రతీకగా శబరిమలై వెళ్లే ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు.. ఎరిమేలి లో ఉన్న వావరుస్వామిని దర్శించుకున్న తరువాతే అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని ఖుతుబొద్దీన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వామి దీక్ష భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

## -ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహణ -పాఠశాలలో,పలు చర్చి,కూడళ్ళలో కేక్‌లు కోసిన యువకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండ, యామపుర్,ఫకిర్ కోండపుర్, వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్,వర్షకోండ, డబ్బ, అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో గురువారం అంగ్ల నుతన సవత్సర వేడుకలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాల లో, గ్రామాల్లోని చర్చిలలో, యువకులు ప్రధాన కూడలలో కేకులు కోసి ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. గ్రామాలలో ఇంటి ముందర ఆంగ్ల నూతన సంవత్సర 2026 రంగవల్లు అలరించాయి. మహిళలు, భక్తులు సమీపంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు పాఠశాల ఉపాధ్యాయులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

## -ఆలయాలలో భక్తుల సందడి,17వ పార్శం వివరించిన అర్చకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి 01 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ ,తిమ్మాపూర్,యామాపూర్,వేములకుర్తి ఇబ్రహీంపట్నం ,వర్షకొండ ,డబ్బా, కోమటి కొండాపూర్,ఇబ్రహింపట్నం గ్రామాలలో గురువారం ధనుర్మాస ఉత్సవాలు జరుగుతున్నయి.అదివారం 17 వరోజు సందరరేగా అర్చకులు మార్గలి ఉత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల విశిష్టతతో కూడిన పార్శంను చక్కగా చదివి భక్తుల తాత్పర్యం వివరించారు.భక్తులకు ప్రత్యేక అర్చనలు చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయాల్లో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి,గోద రంగనాయ కులను ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అర్చకులు కమిటీ సభ్యులు, భక్తులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్యలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు




**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జనవరి 01 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యా యులు బిడారి సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు .2025 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2026 నూతన సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ ప్లే కార్డ్స్ ప్రదర్శించారు. విద్యార్థులు కష్టం తోకాకుండా ఇష్టంతోవిద్యాభ్యాసం కొనసాగించి 2026నూతన వత్సరంలో ప్రతి విద్యార్థి ప్రగతి సాధించే దిశగా పయనించాలని ప్రధానోపాధ్యాయులు బి,సతీష్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, రాజేష్, శ్రావణి,సమత,శ్రీ లేఖ,వనజ,కృపాకర్, ఆండాళ్, రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి, నవ్య, అనూష, సాహితి, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, మమత,శిరీష, మానస, అనిత విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# హరీష్‌కు ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో గత కొన్ని నెలల క్రితం విద్యుత్ శాఖలో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్న సంబారి హరీష్ నాలుగు నెలల క్రితం స్తంభం మీద నుండి ప్రమాదవశాత్తు పడటంతో వెన్నుపూసకి గాయం అయి చికిత్స పొందుతున్నాడు. హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం వేములకుర్తి పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్ గురువారం మిత్రులందరి సహకారం తో రుపాయలు 15 వేలు సహాయంగా హరిష్ అందించిరు.ఇక్కడ గాందరి శ్రీకాంత్,మాదం మహేష్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీతకు సన్మానం



**చురకలు విలేకరి,గొల్లపెల్లి జనవరి 01 :** మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామానికి చెందిన బత్తిని రాధకు గత నెల 28వ తేదిన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లూసియానా యూనివర్సిటీ బెస్ట్ నర్సింగ్ ఆఫిసర్ ఇంటర్నేషనల్ అవార్డును ప్రదానం చేయగా ఆదివారం గొల్లపెల్లి మండల కేంద్రములోని చర్చిలో రాధను చెర్చి సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో చెర్చి సభ్యులు,మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ట్రెసా నాయకులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 1 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ న్ను జిల్లా ట్రెసా అధ్యక్షుడు ఎండి. వకీల్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా కలెక్టర్ సత్యప్రసాద్ కు పుష్పగుచ్ఛం అందించి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెసా సభ్యులు, కలెక్టరేట్ ఏవో షాదాబ్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన పిఆర్టియూ నాయకులు



**చురకలు విలేకరి, జగిత్యాల,జనవరి 1 :** జగిత్యాల జిల్లా పిఆర్టియూ టిఎస్ అధ్యక్షుడు బోయినపల్లి ఆనందరావు,ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్‌నాథ్ రెడ్డిలు గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు కలెక్టర్ సత్యప్రసాద్ కు మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వివాదాస్పదమైన విద్యుత్ అధికారుల తీరు

**-ధర్మపురిలోని హుస్సేన్ సాబ్ దర్గా వద్ద సమాధుల తొలగింపు**

**-ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సమాధులను ఎలా తొలగిస్తారని నిరసన**





**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 1 :** ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ రోడ్డులో గల సర్వే నంబర్ 284/9లో గల హుస్సేన్ సాబ్ దర్గా వద్ద విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు గురువారం సమాధులను విద్యుత్ శాఖ అధికారులు తొలగించడం వివాదాస్పదమైంది. ఇలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు స్మశానవాటికలోని సమాధులను తొలగించడంతో స్థానిక ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక మత పెద్దలు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా హుస్సేన్ సాబ్ దర్గా వద్ద గల స్మశాన వాటికలో పట్టణానికి చెందిన ముస్లింలు మృతి చెందితే ఇక్కడే అంతక్రియలు నిర్వహించి ఖననం చేసేవారని,గురు వారం విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సమాధుల ను తొలగించడం సరికాదని,మా పూర్వీకుల సమాధులను తొలగించడం మా మనోభావాలను దెబ్బ తీయడ మేనని, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ ఘటన పై స్పందించాలని, విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు అత్యుత్సా హం ప్రదర్శించిన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లైన్మెన్ యధావిధిగా పెట్టిస్తామని లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వడం తో ఆందోళన విరమించారు.

# పేదలకు అండగా ఫౌండేషన్ ప్రారంభం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జనవరి 1 :** పేద ప్రజలకు అండగా ఉండి కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని వారి జీవితాలో వెలువు నింపాలనై ఒక మంచి ఆలోచన సంకల్పంతో మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామనికి చెందిన పలువురు యువ నాయకులు నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని శ్రీ మల్లికార్జున స్వామి ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి పేదప్రజల ఆకలి తీర్చలనే లక్ష్యంతో ముందుకు రాగ గురువారం సర్పంచ్ చిట్యాల రాజారాం, ఉప సర్పంచ్ తిరుపతి చేతుల మీదగా ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభిం చారు.ఈ మేరకు చలితీవ్రత ఎక్కువ ఉండటంతో నిరు పేద కుటుంబాలకు దుప్పట్లు,స్వేటర్లు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో పేదరికం అనే సమస్య వల్ల ఎన్నో నిరుపేద కుటుంబాలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని వారి పిల్లలకు కూడా కనీస అవసరాలైన విద్య, వైద్యం తీర్చలేని స్థితిలో చాలా కుటుంబాలు అవస్థలు పడుతున్నారు. ఒక వ్యక్తిగా పదిమందికి సహాయం చేయడం సాధ్యం కాకపోవచ్చు కానీ అందరు కలిసికట్టుగా ఒక సంస్థగా ఏర్పడి ఎన్నో జీవితాలలో వెలుగులు నింపి వారికీ అండగా నిలువచ్చునే ఫౌండేషన్ ను ప్రారంభించినట్లు వ్యవస్థాపకులు లక్కం మహిపాల్ అన్నారు. ఈ సంస్థ ప్రతిఒక్కరి సలహా సహకారాలు, ప్రోత్సాహంతో ముందుకుపోదామని దీనిలో ప్రతిఒక్కరు భాగ్యస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చౌట్పల్లి అంజయ్య, ఉపాధ్యక్షులు కసడి తిరుపతి, లక్కం వినోద్, కార్యదర్శి మహేష్, ముఖ్య సలహాదారులు లక్కం మధు, వేముల స్వామి మరియు మొండి గంగామలయ్య, డా మురళి, చేన్నవేణి బాలరాజు,బండ శ్రీను, మనోహర్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువైద్య శాఖలో న్యూఇయర్ వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జనవరి1 :**

ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకలో భాగంగా పశువైద్య, సంవర్ధక శాఖ కార్యాలయంలో జిల్లా నెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు.ఈ మేరకు జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీసా పటేల్ జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి.ప్రకాష్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.బద్ధం రాజేందర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ డాక్టర్ అశోక్,ఉపాధ్యక్షులు డాక్టర్ హిమజ,జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రాకేష్,సంతోష్,దివ్యశ్రీ, రవీందర్,వేణుగోపాల్ డాక్టర్ తిరుపతి పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన సింగరేణి జియం



**-జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 1 :**

సింగరేణి సంస్థ రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ జిఎం కార్యాలయం లోగురువారం నూతన సంవత్సరం సందర్భంగా జీఎం కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కేక్ ను కట్ చేసి జీఎం కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని అన్నారు.కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళి కృష్ణ, ఏరియా ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి, యాదయ్య, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, విభాగాధిపతులు రాజా రెడ్డి, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, శంకర్, సుదర్శనం, సురేఖ, రాజేశ్వరి, శ్యామల, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలి



**చురకలు విలేకరి,ధర్మపురి,జనవరి 1 :** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రామ్ సుధాకర్ రావు పిలుపునిచ్చారు.గురువారం ధర్మపురి పట్టణశాఖ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెల్లి కేంద్ర ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించి ధర్మపురి మున్సిపల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్, మండల అధ్యక్షులు కమలాపూర్ సర్పంచ్ కుమ్మరి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి బెజ్జారాపు లవన్,జిల్లా నాయకులు బండారి లక్ష్మణ్,పట్టణ పదాధికారులు,సీనియర్ నాయకులు,బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జీలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

**-రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్**



**చురకలు విలేకరి, రాయికల్, జనవరి 1 :** రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల నిమిత్తం 12 వార్డులవారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ విడుదల చేశారు. ఈ జాబితాను ప్రజల పరిశీలన కోసం రాయికల్ మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులపై అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ వివరాలను జాగ్రత్తగా పరిశీలించి ఏమైనా తప్పులు, మార్పులు, తొలగింపులు అవసరమైతే సంబంధిత ప్రతిపాదనలను నిబంధనల ప్రకారం సమర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకట్, మున్సిపల్ సిబ్బంది ప్రత్యూష, ప్రసాద్, రాకేష్, రాకేష్, సతీష్, శ్రీనివాస్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌కు సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, జనవరి 1 :** మెట్‌పల్లి మండలంలోని వేంపేట్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పాలకవర్గాన్ని అదే గ్రామానికి చెందిన రెడ్డీస్ కుల సంఘ ఆధ్వర్యంలో సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ మేరకు నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గం అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.అనంతరం సర్పంచ్ గా తనను గెలిపించిన గ్రామ ప్రజలకు కృత్షతలు తెలుపుతూ అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజన్నపేట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గోగూరి బాపురెడ్డి

**-నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సంఘం అధ్యక్షులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 01 :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గోగూరి బాపురెడ్డి గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గా గ్యాధారి భగవంతరెడ్డి కార్యవర్గ సభ్యులు గోగూరి కళ్యాణ రెడ్డి, చల్ల మోహన్ రెడ్డి, మాదిరెడ్డి రామచంద్రా రెడ్డి,చల్ల మహేందర్ రెడ్డి,కళ్లూరి సుధాకర్ రెడ్డి,కాయితి సత్తి రెడ్డి,చల్ల నరసింహారెడ్డి,చల్ల భగవంతరెడ్డి,తోకల సత్యనారాయణ రెడ్డి, చల్ల రాజేందర్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు బాపురెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా రాజన్న పేట గ్రామ సర్పంచిగా గెలుపొందిన కల్లూరి బాపురెడ్డిని నూతనంగా ఎన్నికైన రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోగూరి బాపురెడ్డి,పాలకవర్గం సభ్యులు శాలువాలు కప్పి ఆయనను ఘనంగా సన్మానించారు.రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన గోగూరి బాపురెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులందరికీ పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రెడ్డికుల సంఘం సభ్యులందరికీ ఏ పని ఉన్న తన వంతు సహాయ సహకారాలు అందజేసి సంఘం అభివృద్ధికి పాటుపడతానని ఆయన చెప్పారు.

### తన వ్యవసాయక్షేత్రంలో నాట్లు వేసి

# ఆదర్శంగా నిలిచిన మాజీ జడ్పిటిసి లక్ష్మణ్‌రావు

**-వ్యవసాయ క్షేత్రంలో కూలీలతో కలిసి నాట్లు వేయటం ఆనందంగా ఉంది**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 01 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ లోని తన వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ కూలీలతో కలిసి స్వయంగా నాట్లు వేసి మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు పలువురికి ఆదర్శంగా నిలిచారు.హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన చీటీ లక్ష్మణ్ రావు తన వ్యవసాయ పొలంలో గత రెండు రోజులుగా రైతులతో కలిసి నాట్లు స్వయంగా వేస్తున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ తమది గ్రామంలో వ్యవసాయ కుటుంబమని మాతండ్రి చీటి వాసుదేవరావు మా అన్నయ్య రామారావును ఆదర్శంగా తీసుకొని చిన్నప్పటి నుంచి వ్యవసాయ పనులు అన్నీ కూడా మొదటి నుంచి చేయడం జరుగుతుందన్నారు.రైతు కూలీలతో కలిసి నాట్లు వేస్తుంటే ఆనందంగా ఉందని తనకు నాట్లు వేయడం కలుపు తీయడం యూరియా, దుక్కి మందు చల్లటం క్రిమిసంహారక మందులు స్ప్రే చేయడం వ్యవసాయ పనులన్ని చేయడం తనకు తెలుసునని హరిదాస్‌నగర్ గ్రామ సర్పంచ్‌గా ఎల్లారెడ్డిపేట జడ్పిటిసిగా ఓకవైపు రాజకీయం చేస్తూనే మరో వైపు వ్యవసాయం చేస్తున్నట్టు వ్యవసాయం లో పూర్తి పట్టు తనకున్నట్లు అను స్పష్టం చేశారు.మండలంలోని రైతు సోదరులకు ప్రజాప్రతినిధులకు అధికారులకు మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్లారెడ్డిపేటలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ


**-కన్నులపండుగగా పల్లకి సేవ శోభాయాత్ర,మహా పడిపూజ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 01 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప మాల ధారణ కలిగి ఉన్న కందుకూరి రవీందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన మహాపడి పూజ కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు.ముస్తాబాద్ రాజు గురుస్వామి అల్మాస్పూర్ శ్రీనివాస్ గురు స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ గుండయ్య శర్మ, ధర్మపురి బ్రహ్మశ్రీ శ్రీకాంత్ శర్మ ల ఆధ్వర్యంలో మహాపడి పూజ ఉదయం 4గంటలకు గణపతి హెూమంతో ప్రారంభించారు, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి బాలలయం నుండి నంది విగ్రహం అంబేద్కర్ విగ్రహం నెహ్రూ విగ్రహం పాత బస్టాండ్ సాయిబాబా కామాన్ నుండి అయ్యప్ప టెంపుల్ వరకు కన్నుల పండుగగా అయ్యప్ప మాలదారులు పల్లకి సేవకార్యక్రమాన్ని నిర్వహిం చారు, అనంతరం అయ్యప్ప స్వాముల చేత చక్రస్నానం నిర్వహించారు, స్వామి వారికి పంచామృతంతో అభిషేకం చేసి కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అక్కడ భక్తి శ్రద్ధలతో పాటలు పాడారు భజన శోభాయాత్ర చేపట్టారు,ఈ ఊరేగింపులో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సర్పంచులు ఎలగందుల నరసింహులు,సిర్రం నాగరాజు యాదవ్ కొండ రమేష్ గౌడ్,ఎలగందుల నరసింహులు ఉపసర్పంచి బందారపు బాల్రెడ్డి, నాయకులు బండారి బాల్రెడ్డి,నంది కిషన్, పారిపల్లి రామ్ రెడ్డి, రాజిరెడ్డి తదితరులు శోభయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐదువేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ముఖ్యమంత్రికి నూతన సంవత్సర

# శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 1 :** నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్‌లోని సెక్రటరేట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సుడాచైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.కరీంనగర్‌కు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా సుడా చైర్మన్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 01 :** జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గీతే జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి,మీడియా మిత్రులకు పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు మరింత చేరువగా ఉండి, ప్రజలతో సమన్వయంతో పని చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు మరియు పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లాను శాంతియుతంగా నిలబెట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో,ఆనందంగా ఉండాలని కోరుకుంటూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటుందని ఎస్పీ గారు పేర్కొన్నారు.

## కలెక్టర్ స్నేహ శబరీష్‌ను కలిసిన డీపీఆర్ఓ



**చురకలు ప్రతినిధి,హనుమకొండ,జనవరి 01 :** కొత్త సంవత్సరం (న్యూ ఇయర్) సందరరేగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆయుబ్ మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్‌లో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత సమర్ధవంతంగా తీసుకెళ్లేందుకు సమాచార శాఖ తరపున చేపడుతున్న చర్యలను డీపీఆర్ఓ ఆయుబ్ వివరించారు. జిల్లా యంత్రాంగం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది ఆశ, కార్యాలయ సిబ్బంది ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ధూప దీప నైవేద్యానికి ఎంపికైన హనుమాన్ ఆలయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 1 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం ధూప దీప నైవేద్యానికి ఎంపికైంది.రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,దేవాదాయ శాఖ కమిషనర్ శైలజా అయ్యర్ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖల కృషితో ధూప దీప నైవేద్యంకు ఈ ఆలయం ఎంపికైంది. ఈ దేవాలయాన్ని ప్రత్యేక శ్రద్ధ వహించి కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబు రుణం తీర్చుకోలేనిదని గుండారం గ్రామ ప్రజలు తెలిపారు.తమ గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి ధూపదీప నైవేద్యం మంజూరవడంతో గుండారం గ్రామస్తులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు అలాగే మంత్రి శ్రీధర్ బాబుకు శైలజ అయ్యర్‌కు కొండ సురేఖకు అలాగే పరోక్షంగా కృషిచేసిన గుండారం గ్రామ నాయకులకు గుండారం గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# నేడు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కరీంనగర్ రాక

### -ఎస్సెస్సీ విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జనవరి 01 :** ఈనెల 02న శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని షాసాహబ్ మొహాళ్ల, ఆమెర్ నగర్ లోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్ లో ఉదయం 11గంటలకు ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సేస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ రిలీఫ్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరించేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని, కరీంనగర్ పట్టణంతోపాటు జిల్లాలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.





# లాసాని నర్సింగరావుకు విశిష్ట సేవారత్న అవార్డు

**చురకలు ప్రతినిధి,హనుమకొండ, జనవరి 01 :** హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (NPRD INDIA) ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ముగింపు సమావేశ వేడుకలు జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య చేతుల మీదుగా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావుకు విశిష్ట సేవారత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు దివ్యాంగులను వివాహం చేసుకుంటే కళ్యాణలక్ష్మి తో పాటు లక్ష రూపాయల ప్రోత్సాహ బహుమతిని ఇవ్వటం అభినందనీయం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ మానిఫెస్టోలో పెట్టిన విధంగా స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, పెన్షన్ 6000 రూపాయలకు పెంచాలని, ఆర్టీసీ బస్సుల లో ఉచిత ప్రయాణం కల్పించాలని, అన్ని ప్రభుత్వ శాఖలలో ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసినటువంటి దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు డైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త యాదగిరి లకు ధన్యవాదాలు తెలిపారు.



# గౌడ కులస్తుల సమ్మేళనం...సహపంక్తి భోజనాలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 1 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గౌడ కులస్తులు పెద్ద ఎత్తున సమ్మేళనాన్ని పెల్లి పల్లె రహదారిలో గల కేఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించుకున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకు వారు ఘన సన్మానం చేశారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలో కమాన్‌పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన రంగు సత్యనారాయణ గౌడ్‌తో పాటు వార్డు సభ్యులైన మేడగోని సత్తమ్మ, కమ్మగోని మౌనిక, పంజా సాయిరాంలను గౌడ సంఘం నాయకులు, గౌడ సంఘం కుటుంబ సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ప్రజల విశ్వాసంతో గెలుపొందిన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండాలని గౌడ సంఘం నాయకులు ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధిలో ఐక్యతతో పని చేయాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. అనంతరం శాపం విభజన చేసి ఆటపాటలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబాలు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్, మాజీ సర్పంచ్ మేడగోని కనుకమ్మ, కమాన్‌పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్, సీనియర్ అసిస్టెంట్ ఎరుకల వంశీ, జూనియర్ అసిస్టెంట్ మర్కాశ్రీలత (కమాన్‌పూర్ ఎంపీడీవో ఆఫీస్) అటవీ శాఖకు చెందిన పల్లె రమేష్, గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నరసయ్యగౌడ్‌తో పాటు గౌడ సంఘం నాయకులు, కమాన్‌పూర్ గౌడ సంఘం కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.



# సింగరేణిలో పదోన్నతులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 1 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన మురాద్ ఖాన్ కు సింగరేణి అధికారులు పదోన్నతి కల్పించారు. సింగరేణి సంస్థ ఆర్జీ టు పరిధిలో ని వర్క్ షాప్ మరియు సబ్ స్టేషన్లలో జనరల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఇద్దరికీ ఎస్ ఎల్ పి క్యాటగిరి రెండు పదోన్నతులను కల్పించారు. ఇందులో మురాద్ ఖాన్, సురేష్ లకు స్పెషల్ పదోన్నతులు కల్పించడం జరిగింది. ఆయా ఉత్తర్వులను డీజీఎం రామ్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సంజీవ్ జ్ఞాన సంబంధం, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ నారాయణ, వైస్ సెక్రటరీ సంజీవ్, మరియు ఫోర్ మెన్ లో రామారావు సంపత్ విద్యార్థి బాబు రాజ్ కుమార్, తోటి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు దావ నర్సవ్వ (102) మృతి




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 01 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో శతాధిక వృద్ధురాలు దావ నర్సవ్వ (102) గురువారం మద్యాహ్నం 12.00గంటల సమయంలో అనారోగ్యంతో మరణించింది. నర్సవ్వ భర్త గతంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లో వాచర్‌గా విధులు నిర్వహించి చనిపోయాడు. నర్సవ్వకు నలుగురు కొడుకులు నలుగురు బిడ్డలు దాదాపు 50 మంది వరకు మనుమలు ముని మనుమలు మనుమరాళ్ళు ఉన్నారు. గర్జనపల్లి స్మశాన వాటికలో ఆమె కుటుంబ అంత్యక్రియలు నిర్వహించారు.

## పేద కుటుంబాలకు చేయూత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 1 :** సుందరం ఫౌండేషన్ ద్వారా పలు కుటుంబాలకు బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో గురువారం చేయూతనిచ్చారు. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ కు చెందిన దాసరి శంకరయ్య అలాగే గుండారం గ్రామానికి చెందిన వడ్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్ లు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించగా వారిని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 25కిలోల బియ్యం తో పాటు Rs.2000/- రూపాయల ఆర్థిక సాయం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనికి చెందిన గడ్డం అక్కెమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, సభ్యులు దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క వర ప్రసాద్, దాసరి రమేష్, తోడేటి మహేందర్ తో పాటు కళ్లేపల్లి నర్సింగం, ఇరుగురాల చందర్, మధునయ్య, శ్రీనివాస్, ఓదెలు, పిడుగు సహాదేవ్, శ్రీధర్, పిడుగు పోశాలు తదితరులు పాల్గొన్నారు.

## శివసేనా - సేవా సమితి సభ్యుల రక్తదానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జనవరి 1 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం (సివిల్ హాస్పిటల్) లో బుధవారం కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన శివ సేనా - సేవా సమితి మండల అధ్యక్షులు గన్నెవరపు రవి, సభ్యులు గుంపుల సతీష్ లు రక్తదానం చేశారు. పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దేవునూరి రాయమల్లమ్మకు చెయ్యి విరిగింది. ఆమెకు రక్తం అవసరం ఉండగా సదరు బాధిత కుటుంబ సభ్యులు శివసేనా - సేవా సమితి అధ్యక్షులు రవిని సంప్రదించారు. ఈ నేపథ్యంలో శివ సేనా - సేవా సమితి సభ్యులు రక్త దానం చేశారు. బాధిత కుటుంబ సభ్యులు శివసేన సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పారిశుధ్య కార్మికులతో భూమి పూజ చేయించిన సర్పంచ్

**-గర్జనపల్లి సర్పంచ్ రాకేష్ గౌడ్**

**-ప్రశంసించిన గ్రామస్తులు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 01 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామ సర్పంచ్ రాకేశ్ గౌడ్ ఒక వినూత్న కార్యక్రమం చేశాడు.గ్రామంలో మొట్టమొదటి గ్రామసభలో తన పాలక వర్గం ద్వారా తీర్మానించిన దాదాపు 35 లక్షల విలువైన అభివృద్ధి పనులకు గురువారం శ్రీకారం చుట్టారు.ప్రధాన రోడ్డు పక్కన డ్రైనేజీకి 20 లక్షలు మరియు మార్కెట్ యార్డుకు15 లక్షలతో CC పోయుటకు నిర్ణయించారు.ఇవాళ్ళ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా మొట్ట మొదట సర్పంచ్ చేయాల్సిన పనులను పారిశుధ్య కార్మికులచే భూమిపూజ చేయించాడు.ఈ కార్యక్రమంను చూసిన స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా అధికారం హంగు ఆర్భాటం పక్కన పెట్టి ప్రజల కోసం పని చేస్తాను అని సర్పంచ్ రాకేష్ గౌడ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చగారి రాకేశ్ గౌడ్,ఉపసర్పంచ్ న్యాత మోహన్ వార్డు సభ్యులు న్యాత సాయవ్వ,న్యాత ప్రేమలత,గజ్జెల శ్రీనివాస్,ఇసంపల్లి అజయ్,దనిశరపు వినోద,గజ్జెల గోవర్ధన్,మల్యాల వెన్నెల, మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, దావ పోచయ్య, కారోబర్ నర్సయ్య, ఇసంపల్లి కొమురయ్య, గజ్జెల మల్లయ్య, శంకర్, రాజయ్య, శంకర్, రాజిరెడ్డి, వినోద్, లింగయ్య, బాబు, గణేష్,మధు, ఉపేందర్,విజయ, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 01 :** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలకు2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కొలిపాక రజిత.కొత్త సంవత్సరంలో ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు.ప్రజలు,రైతులు,యువత,అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సరంలో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం కోసం,గ్రామ అభివృద్ధి కోసం,పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతానన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కర్రె నాని యాదవ్. విద్యాసాగర్, పూదరి రమేష్,మహిళా రైతులు పాల్గొన్నారు.

### అజ్మీర్ దర్గా ప్రసాదాన్ని రాష్ట్ర మంత్రులకు

# అందజేసిన కాంగ్రెస్ నేత షాహిద్ ఆఫ్రిది





**చురకలు ప్రతినిధి కరీంనగర్, జనవరి 01 :** రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు ఆయుర్ ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని రాబోయే మున్సిపోల్స్ లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ కాంగ్రెస్ హుస్నేనిపుర డివిజన్ అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ రహ్మేతుల్లా అలైహి 814ఉర్సు ను పురస్కరించుకుని షాహిద్ ఆఫ్రిది అజ్మీర్ దర్గా వెళ్లి చాదర్ సమర్పించారు. హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబును, పొన్నం ప్రభాకర్లను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దర్గా ప్రసాదాన్ని మంత్రులకు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, సుడా చైర్మన్, ఎమ్మెల్యేలు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మరింత అభివ ృద్ధి చెంది ప్రజల మన్ననలు పొంది మున్సిపల్ ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో భారీ ఆదిక్యం దిశగా మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలని దర్గాలో ప్రార్థన నిర్వహించినట్లు తెలిపారు.

## పిట్ల ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులుగా పిట్ల శంకర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 01 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి లో నూతన సంవత్సర సందరరేగా పిట్ల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గ ఎన్నుకున్న అధ్యక్షులుగా పిట్ల శంకర్ ఉపాధ్యక్షుడిగా పిట్ల శ్రీశైలం,కార్యదర్శిగా పిట్ల సుదర్శన్,క్యాషియర్ పిట్ల బాబు కార్యవర్గ సభ్యులు పిట్ల శంకర్ పర్శరాములు వెంకట్ స్వామి సత్తయ్య రమేష్ మహేష్ను ఎన్నుకున్నారు అనంతరం వారికి శాలువాతో సన్మానించారు.

# ఉత్తమ సేవా, సేవ పథకాలకు అధికారులు, సిబ్బంది ఎంపిక





చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 1 : విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఉత్తమ సేవా, సేవ పథకాలు ఎంపికైన 15 మంది పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ప్రతి పోలీస్ అధికారి చట్టపరిధిలో ప్రజలకు సేవలందించడంతో పాటు నీతినీజాయితో విధులు నిర్వహించడం ద్వారా ప్రజల గుర్తింపుతో పాటు ప్రభుత్వ గుర్తింపు ఉంటుందని, అదే విధంగా తోటి పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తారని, విధుల్లో రాణించడం ద్వారా పొందిన పతకాలు మన జీవితం మధురస్మృతులుగా నిలిచిపోతాయని తెలిపారు. ఉత్తమ సేవ పథకానికి మామిడిపల్లి శ్రీనివాస్ ఏఎస్ఐ, హరిచంద్ర సురేష్ బాబు హెడ్ కానిస్టేబుల్ ఎంపిక కాగా, సేవ పథకానికి నర్సింగరావు ఎఎస్ఐ, ప్రకాష్ ఏఎస్ఐ, ఆరిఫ్ ఏఎస్ఐ డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్, విద్యాసాగర్ ఎఆర్ఎస్ఐ, డిఎఆర్ జగిత్యాల, వెంకటేశం ఏఆర్ఎస్ఐ డివిఆర్ జగిత్యాల, గోకుల్ ఏఆర్ఎస్ఐ డినిఆర్ జగిత్యాల, వెంకటయ్య హెడ్ కానిస్టేబుల్, అన్సుద్దిన్ హెడ్ కానిస్టేబుల్, రవీందర్ హెడ్ కానిస్టేబుల్, అశోక్ హెడ్ కానిస్టేబుల్, చందూలాల్ హెడ్ కానిస్టేబుల్, శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్, సలీముద్దీన్ హెడ్ కానిస్టేబుళ్లరీ ఎంపికయ్యారు.

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌చే

# టిఎన్జీఓ క్యాలెండరు ఆవిష్కరణ



**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి, 01 :** జగిత్యాల జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ని కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులందరం ఇలాగే సమన్వయంతో పనిచేసి జిల్లాను ముందు వరుసలో ఉంచుదామని, ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ టిఎన్జీఓ సంఘం 2026 సంవత్సర క్యాలెండరు ఆవిష్కరించారు. తదుపరి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్. లత ను, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజగౌడ్ ని మరియు ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి ను వారి కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ షాదబ్ హకీమ్, టిఎన్జీవో జిల్లా నాయకులు మహమూద్, సాహెబ్ బాబు, రవీందర్, రాజేందర్, రవికుమార్, రాములు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, సునీత్ కుమార్, తిరుపతి, మునిందర్, ప్రవీణ్, మమత, శైలజ, శ్రావణి, ఇంద్రజ, రాజశ్రీ, రాజేశం, భువనేశ్వర్, కుమారస్వామి, హరి ప్రసాద్, అశోక్ కుమార్, వెంకటరమణ, నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు అరుణ, నారాయణ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంత్రి కృషితో ధూప దీప నైవేద్యానికి ఆలయాలు ఎంపిక

## -మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 1 :** తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తనదైన శైలిలో అభివృద్ధిలో దూసుకు వెళ్తున్నారు. మంత్ర నియోజకవర్గంలో దేవాలయాలకు సంబంధించిన ధూప దీప నైవేద్యాలు పథకం మంజూరు చేయాలని గౌరవ తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు దేవాదాయ శాఖ మంత్రిని కోరగా వెంటనే నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు గురువారం ధూప దీప నైవేద్యం పథకం మంజూరు చేయించారు.మంజూరు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.మంథని నియోజకవర్గంలో చాలా పురాతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలుగా ఉన్న వాటిని అభివృద్ధి చేయాలని ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.మంథని మండలం మల్లారం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం,నాగారం గ్రామంలో శ్రీ కోదండ రామాలయం, మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీ భక్త మల్లెపూల హనుమాన్ దేవాలయం, వెంకటాపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం,బెస్తపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, ఎక్లాస్ పూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, సిరిపురం గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం,గుంజపడుగు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం (శ్రీ రామ స్వామి గోపాల స్వామి దేవాలయం),మంథని పట్టణంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, చిన్నఓదెల గ్రామంలో మద్రిపాడు అభయాంజనేయ స్వామిదేవాలయం, మండలంలోని శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం,మంథని నియోజక వర్గంలో ధూప దీప నైవేద్యం పథకం కింద 24 దేవాలయాలకు మంజూరుకు కృషిచేసిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు పెద్దపెల్లి,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు సంబంధించిన ధూప దీప నైవేద్య పథకం మంజూరైన గ్రామాల ప్రజలు, అర్చకులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు



## -జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 01 :** ఎల్లారెడ్డిపేట శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861ప్రకారం జనవరి 1వ తేది నుండి 31వరకు నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారూ.పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న నెల రోజుల పాటు పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలీలుపబ్లిక్ మీటింగ్‌లు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని ఎస్ పి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డి.జేలు వినియోగించారాదని ఎస్ పి హెచ్చరించారు.శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా,ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్ పి కోరారు.

## బాధ్యతలు చేపట్టిన

# వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎన్ గోపాల్



**చురకలు విలేఖరి,కరీంనగర్, జనవరి, 01 :** కరీంనగర్ పట్టణంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పనుల శాఖ జాయింట్ కమిషనర్ ఎన్ గోపాల్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టినారు. గతంలో ఇక్కడ జేసి గా పని చేస్తున్న రజిని హైదరాబాదుకు బదిలీ కావటం వలన ఇక్కడ ఎన్ గోపాల్ బాధ్యతలు చేపట్టినారు ఈరోజు మొట్టమొదటిసారి కరీంనగర్ పట్టణానికి వచ్చిన వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎన్ గోపాల్ కు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు జి బిక్షపతి ఆధ్వర్యంలో జేసి ఎన్ గోపాల్ తో పాటు కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వాణిజ్య పన్నుల శాఖ డిసి గోవర్ధన్ కూడా ఈరోజు పదవి బాధ్యతలు చేపట్టినందుకు వారిద్దరికీ శాలువాలతో సన్మానం చేసి పుష్పగుచ్చాలు స్వీట్లు తినిపించి వారికి అభినందనలు తెలియ జేసినారు ఈ సందర్భంగా ఎన్ గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉద్యోగి ప్రభుత్వ ఖజానాకు రెవెన్యూ రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మీ సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకుని రండి ఆ సమస్యల పరిష్కారం కొరకు నా వంతు కృషి చేస్తానని ఉద్యోగ సంఘాలకు ఉద్యోగులకు వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎన్ గోపాల్ హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్లు చరణ్ కే కవిత గౌతమ్ సిద్ధార్థ రమణ శైలజ మేనేజర్ మాదయ్యతో పాటు ఉద్యోగ సంఘ నాయకులు జగన్మోహన్ రెడ్డి ఎన్వి రమేష్ ప్రవీణ్ రెడ్డి అనిల్ రావు మహమ్మద్ సలావుద్దీన్ శ్రీనివాస్ ఇలియాస్ కృష్ణవేణి,విష్ణు అనిత మహమ్మద్ అహ్మద్ హుస్సేన్ తిరుపతి కిరణ్ రాజా డిసిటిఓలు తిరుపతి శ్రీనివాస్ శైలజ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# హుజురాబాద్‌లో న్యూ ఇయర్ జోష్



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ జనవరి 1 :** హుజురాబాద్లో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని తాకాయి. బుధవారం అర్ధరాత్రి స్థానిక పట్టణంలో యువత కేరింతలు కొడుతూ.. వాహనాలపై తిరుగుతూ.. బాణాసంచా కాలుస్తూ.. న ృత్యాలు చేస్తూ.. జోష్ గా 2026 కు స్వాగతం పలికారు. పట్టణంలోని రాజకీయ ప్రముఖులు స్థానిక అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకొని అర్ధరాత్రివేళ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. ఆలింగనం చేసుకున్నారు. స్థానిక సి ఐ కరుణాకర్, ఎస్సై యూనిస్ పోలీసు బందోబస్తు పర్యవేక్షించారు. తహసీల్దార్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ కె సమ్మయ్య ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ 2026లో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక నేతలు బండ శ్రీనివాస్, వడ్లూరి విజయ్ కుమార్, గందె శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, ఆర్కే రమేష్, పంజాల కళాధర్, దామెర అనురాగ్, కేశిరెడ్డి నర్సింహా రెడ్డి, క్రషర్ రవీందర్ రావు, కె ఆర్ టైలర్ భిక్షపతి, విడపు రాజు తదితరులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. సి ఐ కరుణాకర్ అంబేద్కర్ కూడలి వద్ద పాత్రికేయులు పరాంకుశం కిరణ్ కుమార్, గడ్డం హర్షవర్ధన్, మండల యాదగిరి తదితరులతో కలిసి కేక్ కట్ చేసారు.

**72 మందిపై కేసులు?**

నూతన సంవత్సరం సందర్భంగా హుజురాబాద్ మండలంలో పలుచోట్ల పోలీసులు వాహనాలు తనిఖీ చేసి 72 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిసింది.




# హ్యాపీ న్యూ ఇయర్ రేవంత్ అన్న

## -ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల రాజేందర్ రావు



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జనవరి 1 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.రాజేందర్ రావు పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు.కరీంనగర్ నియోజకవర్గం లో 20 గ్రామాలు ఉండగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 11 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఒంటి చేత్తో గ్రౌండ్లో ఉండి గెలిపించానని ముఖ్యమంత్రి కి రాజేందర్ రావు వివరించారు. సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాలపై ప్రత్యేక దృష్టి సాధించానని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక నుంచి వారి గెలుపు కోసం అర్ధరాత్రి వరకు ప్రచారం నిర్వహించానని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా వారికి అన్ని రకాలుగా వెన్ను దన్నుగా ఉండి 11 మంది సర్పంచులను గెలిపించానని తెలిపారు. కరీంనగర్ నగరం తో పాటు కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రౌండ్లో ఉండి వర్క్ చేస్తున్నానని ముఖ్యమంత్రికి వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతము. సర్పంచుల గెలుపులో కీలక పాత్ర పోషించిన రాజేంద్రరావును ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. రాజేందర్ రావు పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో కరీంనగర్ నగర పాలక సంస్థ పై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం లక్ష్యంగా పనిచేయాలని రాజేందర్ రావుకు ముఖ్యమంత్రి సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మేయర్ పీఠం దక్కించుకునేలా క్రియాశీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చెప్పారని రాజేంద్రరావు పేర్కొన్నారు. నూతన సంవత్సరం వేళ కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు సర్పంచ్ ఎన్నికల్లో 11 మందినీ గెలిపించడంపై సీఎం రేవంత్ రెడ్డి వెన్నుతట్టి ప్రోత్సహించి సంతోషం వ్యక్తం చేశారని రాజేంద్ర రావు పేర్కొన్నారు.